


రికవరి వెర్షన్

Publisher
Living Stream Ministry
2431 W. La Palma Avenue
Anaheim, CA 92801

Distributor
Amana Literature Private Limited
Gurugram, Haryana, India

క్రొత్త నిబంధనలోని
శోధింపశక్యముకాని
క్రీస్తు ఐశ్వర్యములను
వెల్లడిచేయుచున్నది

క్రొత్త నిబంధన రికవరి వెర్షన్ ను
పరిచయము చేస్తున్నాము

# రికవరి వెర్షన్


“లేఖనమంతయు దేవుడు ఊదినదై...” (2 తిమోతి 3:16)

బైబిలుకు మూలము దేవుడు; లేఖనములను వ్రాసినవారిలోనికిని మరియు వారిలోనుండి బయటకును తన ఆత్మద్వారా ప్రత్యక్షత గల తన మాటలను ఊదుకున్నది దేవుడే. బయటకు ఊదబడినది కేవలము మాటలే కాదుగాని ఆత్మ కూడ.

బైబిలుయొక్క అంతరాంశము విస్తృతముగా ఉంటుంది మరియు ఇముడ్చుకొనియుంటుంది; ఈ అంతరాంశముయొక్క రెండు ప్రధాన పార్శ్వములు సత్యము మరియు జీవము. సత్యము విశ్వములోని నిజత్వముతలన్నిటినయొక్క ప్రత్యక్షత మరియు జ్ఞానమును మనయొద్దకు తెస్తుంది, దేవునియొక్క నిజత్వము, మానవునియొక్క నిజత్వము, విశ్వముయొక్క నిజత్వము, ప్రస్తుత యుగ సంబంధమైనవాటియొక్కయు, రానున్న యుగముయొక్కయు మరియు నిత్యయుగముయొక్కయు నిజత్వమును మరిముఖ్యముగా దేవునిచే నియమించబడిన క్రీస్తుయొక్కయు ఆయనచే ఏర్పరచుకొనబడిన సంఘముయొక్కయు నిజత్వమును తెస్తుంది. జీవమనగా మన జీవముగా ఉండుటకు దేవుడు వచ్చుట, తద్వారా మనము తిరిగి జన్మిస్తాము, ఎదుగుతాము, రూపాంతరించబడతాము మరియు మనము దేవుని వ్యక్తతగునట్లు దేవుని వ్యక్తపరచు క్రీస్తుయొక్క సారూప్యమునకు సమరూపమొందుతాము.

బైబిలుయొక్క మొట్టమొదటి పని క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చుట. బైబిలుయొక్క విషయము మరియు అంతరాంశము క్రీస్తు, బైబిలు క్రీస్తుయొక్క వివరణ మరియు వ్యక్తీకరణ అయ్యున్నది. క్రీస్తు దేవునియొక్క సజీవమైన వాక్యము కాగా బైబిలు ఆయనయొక్క వ్రాయబడిన వాక్యము. సజీవ వాక్యమైన క్రీస్తు నిజత్వముగా లేకుండా వ్రాయబడిన బైబిలు మాటలు వట్టి సిద్ధాంతాలుగాను నిష్ప్రయోజనమైన అక్షరములగాను ఉండును. అయినను ఆయనయొక్క వ్యక్తతగా వ్రాయబడిన బైబిలు వాక్యము లేకుండా సజీవ వాక్యమైన క్రీస్తు అగోచరమైనవానిగాను స్పృశించలేనివానిగాను ఉండేవాడు. కనుక, క్రీస్తును ఎరుగగోరితే మనము బైబిలును తప్పక చదవాలి.

విట్నెస్ లీ, జీవ పాఠములు, 32–33 పేజీలు






# రికవరి వెర్షన్ కు ముందుమాట

శతాబ్దాల తరబడి, బైబిలు యొక్క తర్జుమాలు క్రమక్రముగా మెరుగవుతునే ఉన్నాయి. సాధారణముగా, ప్రతి క్రొత్త తర్జుమా పాతవాటి నుంచి వారసత్వ సంపద అందిపుచ్చుకుంటూ తదుపరి వాటికి మార్గము తెరుస్తుంది. ఒక క్రొత్త తర్జుమా దాని ముందటివాటి నుండి సాయం పొందుకుంటుండగా, అది మరింతగా పురోగమించాలి. క్రొత్త నిబంధన యొక్క రికవరి వెర్షన్, ప్రధానమైన అధికారిక ఆంగ్ల వెర్షన్లు ముందుగా నెలకొల్పినవాటిని అనుసరిస్తూ, ఈ వెర్షన్లను రిఫరెన్సుగా తీసుకుంటూ, ఇతరులు పాటించినవాటిని పరిశీలిం చడంమూలంగా నేర్చుకున్న పాఠాలను ఇందులో చేర్చడం మాత్రమే కాక, పక్షపాత ధోరణులను మరియు కచ్చితత్వము లేని నిర్ణయాలను కూడ తప్పించడానికి ప్రయత్నం చేసింది. ఈ వెర్షన్, తరచుగా ఇతర వెర్షన్లను ఆధారం చేసికొని నడుస్తూ, దైవిక వాక్కులోని ప్రత్యక్షతకు అత్యుత్తమ ఉచ్చారణను అందించడానికి ప్రయత్నం చేస్తుంది, తద్వారా ఇది ఆంగ్ల భాషలో అత్యంత కచ్చితత్వముతో వ్యక్తపరచబడగలదు.

బైబిలును తర్జుమా చేయుటనేది మూల భాషను సరిపడునంతగా ఆకళింపు చేసుకొనుట మీద మాత్రమే ఆధారపడియుండదు గాని పరిశుద్ధ వాక్యములోని దైవిక ప్రత్యక్షతను గూర్చిన సరైన అవగాహన మీద కూడ ఆధారపడియుంటుంది. శతాబ్దాల తరబడి పరిశుద్ధులు సొంతం చేసికొన్న దైవిక ప్రత్యక్షతను గూర్చిన అవగాహన ఎల్లపుడు వారు పొందుకొనిన వెలుగు మీదనే ఆధారపడియుంది, మరియు ఈ అవగాహన నిలకడగా పురోగతి చెందుతూనే ఉంది. ఈ అవగాహన యొక్క పరిణతియే ఈ తర్జుమాకు మరియు దీని ఫుట్ నోట్లకు మూలాధారమైంది. కనుక, ఈ తర్జుమాను మరియు జతచేయబడిన ఫుట్ నోట్లను గత రెండు వేల సంవత్సరాలుగా అన్ని ప్రదేశాలలోని పరిశుద్ధులు పొందుకొనిన దైవిక ప్రత్యక్షతను గూర్చిన అవగాహన యొక్క ‘‘స్ఫటికీకరణము’’ అని పిలువవచ్చు. రికవరి వెర్షన్ అది పొందుకొనిన వారసత్వ సంపదను మోసుకొని వెళ్లుచూ, భావి తరాలకు బాటను వేయాలన్నది మన ఆశ.

క్రొత్త నిబంధనయొక్క ప్రతి తర్జుమా మాదిరిగానే, అందుబాటులోనున్న చేవ్రాతల ఆధారంగా నిర్ధారించబడిన అసలైన గ్రీకు మూల వాక్యమే (Text), క్రొత్త నిబంధన రికవరి వెర్షన్ యొక్క మూల వాక్యమునకు ఆధారము. అధికభాగము, రికవరి వెర్షన్ వీటిని అనుసరించింది, నెస్టిల్–ఆలాండ్ గ్రీకు మూలవాక్యము (the Nestle–Aland Greek text), ఇది నోవమ్ టెస్టమెంటమ్ గ్రేసీ (Novum Testamentum Graece) (26వ ప్రచురణ). అయితే, ఏ వచనముకైన దాని మూల రూపమును నిర్ధారించుటకుగాను, రికవరి వెర్షన్ తర్జుమాదారులు ఆ అధ్యాయమందలి మరియు పుస్తకమందలి సుదీర్ఘమైన సందర్భమును మరియు క్రొత్త నిబంధనలోని అదే మాదిరిగానున్న వాక్యభాగములను బహు శ్రద్ధతో పరిగణించారు. ఈ మధ్యకాలములోనే కనుగొనబడిన చేవ్రాతలు లేక అత్యంత ప్రాచీన కాలమునాటి చేవ్రాతలు తప్పనిసరిగా అత్యంత కచ్చితమైనవి లేక నమ్మదగినవి కాకపోవచ్చు; కనుకనే, ఈ వెర్షన్ లో మూలవాక్యమును పైన చెప్పబడిన సూత్రమునననుసరించి నిర్ధారించడం జరిగింది. నెస్టిల్–ఆలాండ్ మూలవాక్యము నుంచి వైదొలిగినప్పుడు కొన్నిసార్లు ఫుట్ నోట్లలో దీనినీ తెలియచేయడము జరిగింది. వచనాలలోని ఇటాలిక్ పదాలు, కలుపబడిన పదాలను సూచించును, ఇవి గ్రీకు మూలవాక్యములో కనిపించవు. కొటేషన్ గుర్తులు పాత నిబంధన నుండి తీసుకొనబడిన మరియు వాటికి దగ్గరగా ఉన్న వచన భాగములను సూచించుటకు ఉపయోగించబడెను.

రికవరి వెర్షన్ మూలవాక్యము యొక్క అర్థము కొరకు జరిపిన విస్తృతమైన పరిశోధనను మూర్తీభవిం చియుంది మరియు ఈ అర్థమును ఆంగ్లములో సూటిగా, సుళువుగా అర్థం చేసుకునేటట్లు, మరియు చదవగలిగేటట్లు వ్యక్తపరచడానికి ప్రయత్నం చేసింది. మూల గ్రీకు యొక్క కచ్చితమైన అర్థాన్ని వ్యక్తపరచుటకు కష్టమైన చోట్ల, వివరణలతో కూడిన ఫుట్ నోట్లు అందించబడ్డాయి .

ప్రతి పుస్తకము యొక్క ప్రారంభములో ఇవ్వబడిన అంశము మరియు ప్రతి పుస్తకము యొక్క సంక్షిప్త వివరణ వాటికి ఆధారంగా చారిత్రక సత్యాలను తీసుకొని ప్రతి పుస్తకములోని ఆత్మీయ అర్థాన్ని వివరించును. చరిత్ర, భౌగోళికాంశాలు మరియు వ్యక్తుల కన్నా సత్యము యొక్క ప్రత్యక్షతకు, ఆత్మీయ వెలుగుకు మరియు జీవ సరఫరాకు ఫుట్‌నోట్లు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చును. క్రాస్ రిఫరెన్సులు అదే వ్యక్తీకరణలను మరియు వాస్తవాలను కలిగిన ఇతర వచనాలయొద్దకు నడిపించడము మాత్రమేగాక దైవిక వాక్యమందలి ఆత్మీయ ప్రత్యక్షతకు సంబంధించిన ఇతర విషయాలనొద్దకు కూడ నడిపించును.

విట్నెస్ లీ మరియు
సంపాదకీయ విభాగము
ఆగష్టు 1, 1991
ఎనహ్యామ్, కాలిఫోర్నియా

## సంక్షిప్త వివరణలు

రికవరి వెర్షన్ లో ప్రతి పుస్తకమునకు సంక్షిప్త వివరణలు ఇవ్వబడ్డాయి, పుస్తక ప్రారంభము లోను టెక్స్టు లోపలను ఇవ్వబడ్డాయి, ప్రతి పుస్తక ములోని ఆత్మసంబంధమైన అర్థమును ఇవి వ్యక్తపరుస్తాయి.

## మత్తయి సువార్త నుండి

ఉదాహరణగా ఇవ్వబడిన టెక్స్టు భాగము

# యోహాను
## సువార్త

### సంక్షిప్త వివరణ

**I. నరావతారుడైన నిత్యమైన వాక్యము దేవుణ్ణి మానవునిలోనికి తెచ్చుటకై వచ్చుట—1:1—13:38**

A. జీవమునకును నిర్మాణమునకును పరిచయము—1:1-51
   1. దేవుడైయుండిన నిత్యత్వపు భూతకాలములోని వాక్యము, దేవుని పిల్లలను కనుటకై సృష్టి ద్వారా జీవముగాను వెలుగుగాను వచ్చుట—1-13 వ. లు
   2. జనితైక కుమారునియందు దేవుణ్ణి బయలుపరచుటకుగాను వాక్యము కృపతోను నిజత్వముతోను నిండిన శరీరముగా అగుట—14-18 వ. లు
   3. పావురముగానున్న పరిశుద్ధాత్మతో పాటుగా దేవుని గొర్రెపిల్లగానున్న యేసు, మనుష్య కుమారునితో కలిసి దేవుని ఇంటిని కట్టుటకై విశ్వాసులను రాళ్లుగా చేయుట—19-51 వ. లు
      a. ఒక గొప్ప నాయకుని కొరకు మతము ఎదురుచూచుట—19-28 వ. లు
      b. పావురముతోనున్న గొర్రెపిల్లగా యేసు పరిచయము చేయబడుట—29-34 వ. లు
      c. దేవుని నిర్మాణము కొరకై రాళ్లను ఉత్పత్తి చేయుట—35-51 వ. లు

B. జీవముయొక్క నియమము మరియు జీవముయొక్క ఉద్దేశము—2:1-22
   1. జీవముయొక్క నియమము—మరణమును జీవముగా మార్చుట—1-11 వ. లు
      a. ప్రజలయొక్క ఆస్వాదనలో తన పునరుత్థానమునందు క్రీస్తు వారియొద్దకు వచ్చుట—1-2 వ. లు
      b. వారి మానవ జీవము అయిపోవుట మరియు వారు మరణముతో నింపబడుట—3-7 వ. లు
      c. క్రీస్తు వారి మరణమును నిత్యమైన జీవముగా మార్చుట—8-11 వ. లు
   2. జీవముయొక్క ఉద్దేశము—దేవుని ఇంటిని కట్టుట—12-22 వ. లు
      a. క్రీస్తు దేవాలయమును శుద్ధి చేయుట—12-17 వ. లు
      b. యేసుయొక్క దేహము, అనగా దేవాలయము పడగొట్టబడుట మరియు పునరుత్థానమునందు లేపబడుట—18-22 వ. లు

C. జీవము మానవునికి సంబంధించిన ప్రతి కేసుయొక్క అవసరతను తీర్చుట—2:23—11:57
   1. నైతికుల అవసరత—జీవముచేత పునర్జన్మింపబడుట—2:23—3:36
      a. ఆశ్చర్యక్రియలయందు గాక జీవమునందు ప్రభువు తననుతాను ఇచ్చివేసుకొనుట —2:23—3:1
      b. మానవ ఆత్మలో దైవిక ఆత్మచేత పునర్జన్మింపబడుట—3:2-13
      c. విశ్వాసులు నిత్య జీవమును కలిగియుండునట్లు సర్పపు ఆకారములో క్రీస్తు మరణించుట ద్వారా మానవుని శరీరములోని సాతానుయొక్క దుష్ట స్వభావము సిలువపై తీర్పు తీర్చబడుట—3:14-21
      d. పునర్జన్మింపబడినప్రజలుక్రీస్తుయొక్కపెరుగుదలగానున్నఆయనవధువుగాఅగుట—3:22-30
      e. నిత్యజీవము కలుగునట్లు మానవుడు విశ్వసించుట కొరకైన కొలవశక్యముకాని దేవుని కుమారుడు—3:31-36
   2. అనైతికుల అవసరత—జీవముచేత సంతృప్తిపరచబడుట—4:1-42
      a. దప్పిగొనిన రక్షకుడు మరియు దప్పిగొనిన పాపి—1-8 వ. లు

# మత్తయి
## సువార్త

గ్రంథకర్త: మత్తయి, ఇతడు లేవి అని కూడ పిలువబడెను, మొదట సుంకరిగా ఉండి, ఆ తరువాత అపొస్తలుడయ్యాడు (9:9; లూకా 5:27); 9:10 లో విందుకు ఆతిథ్యమిచ్చినవానిగా తననుగూర్చి చెప్పకపోవడము చేతను మరియు 10:3 లో సుంకరిగా తననుగూర్చి ప్రత్యేకముగా పేర్కొనడము చేతను ఇది తెలియబడుచున్నది.

వ్రాసిన కాలము: సుమారుగా క్రీ.శ. 37-40, ప్రభువు పునరుత్థానమైన కొద్దికాలము తరువాత (28:15) మరియు దేవాలయము పడగొట్టబడుటకు ముందు (24:2).

వ్రాసిన స్థలము: బహుశా యూదయ ప్రాంతము.

గ్రహీతలు: యూదులందరు, యూదుల ఆచారములు మరియు పండుగలను గూర్చిన వివరణలు (15:2, పో. చూ. మార్కు 7:2-3; మత్తయి 26:17, పో. చూ. మార్కు 14:12) లేకపోవుటచేత ఇది తెలియబడుచున్నది.

అంశము:

రాజ్యసువార్త—

యేసుక్రీస్తు రాజ–రక్షకుడని ఋజువు చేయుచున్నది

### 1 అధ్యాయము

I. రాజు యొక్క పుట్టుపూర్వోత్తరాలు మరియు హోదా
1:1—2:23

A. ఆయన వంశావళి మరియు పని—క్రీస్తు అని పిలువబడుట
1:1-17

1 [1]యేసు [2a]క్రీస్తు యొక్క [b]వంశమును గూర్చిన గ్రంథము, ఈయన దావీదు [3c]కుమారుడు,
అబ్రాహాము [4d]కుమారుడు:

1[a] మత్తయి 1:16-17
1[b] లూకా 3:23-38; పో. చూ. ఆది. 5:1
1[c] 2 సమూ. 7:12-14; మత్తయి 9:27; 12:23; 15:22; 20:30, 31; 21:9, 15; 22:42, 45; లూకా 1:32; యోహాను 7:42; రోమా. 1:3; ప్రక. 22:16
1[d] ఆది. 22:18; గల. 3:16

---

1[1] క్రొత్త నిబంధనలోని మొదటి నామము మరియు చివరి నామము(ప్రక. 22:21) యేసు అయ్యున్నది; ఇది, యేసు క్రీస్తే క్రొత్త నిబంధన యొక్క విషయము మరియు అంతరాంశమని ఋజువు చేస్తున్నది.

బైబిల్ జీవ గ్రంథము మరియు ఈ జీవము ఒక సజీవమైన వ్యక్తి అనగా అద్భుతమైన మరియు సర్వము ఇమిడియున్న క్రీస్తు. పాత నిబంధన, వచ్చుచున్న వానిగానున్న ఈ అద్భుతమైన వ్యక్తి యొక్క చిత్రపటాన్ని సాదృశ్యరూపంలో మరియు ప్రవచనారూపంలో మనకు చూపిస్తుంది. ఇప్పుడు, క్రొత్త నిబంధనలో ఈ అద్భుతమైన వ్యక్తి వచ్చేశారు. క్రొత్త నిబంధన యొక్క మొదటి పేజి, ఈ అద్భుతమైన వ్యక్తిని మనకు సిఫారసు చేస్తూ అయన వంశావళిని మనముందు ఉంచుతుంది. ఈ వంశావళిని క్రీస్తు యొక్క వివరణాత్మకమైన వంశావళి అయినటువంటి పాత నిబంధన యొక్క సారాంశముగా పరిగణించవచ్చును. మత్తయిలోనున్న వంశావళిని అర్థం చేసుకొనుటకుగాను సంఘటనకు గల ఆరంభమును మరియు చరిత్ర యొక్క జాడను మనము కనుగొనాలి.

బైబిల్ అంతటి యొక్క అద్భుతమైన కేంద్రముగానున్న క్రీస్తు, అనేక పార్శ్వములను కలిగియున్న సర్వము ఇమిడియున్న వాడైయున్నాడు. ఈ సర్వము ఇమిడియున్న క్రీస్తు యొక్క నాలుగు ప్రాముఖ్యమైన పార్శ్వములను చిత్రీకరించుటకై, క్రొత్త నిబంధన, దాని ప్రారంభములో నాలుగు జీవిత చరిత్రలను మనకు చూపిస్తుంది. మత్తయి సువార్త, ఆయన రాజని, అనగా పరలోకపు రాజ్యాన్ని భూమికి తీసికొనివచ్చు పాత నిబంధనలో ప్రవచింపబడిన దేవుని క్రీస్తని సాక్ష్యమిచ్చును. మార్కు సువార్త, ఆయన దేవుని కొరకు నమ్మకంగా శ్రమించు దేవుని సేవకుడని మనకు చెప్పును. ఒక సేవకునికి వివరణాత్మకమైన గ్రంథస్థం

రికవరి వెర్షన్ లో మూల గ్రీకు భాషయొక్క క్రొత్త
అనువాదము ఉంటుంది

మత్తయి సువార్త నుండి
ఉదాహరణగా ఇవ్వబడిన టెక్స్టు భాగము



**2** అబ్రాహాము [1a]ఇస్సాకును కనెను, ఇస్సాకు [2b]యాకోబును కనెను, యాకోబు
[3c]యూదాను అతని [4d]సహోదరులను కనెను;

2ᵃ ఆది. 17:19; 21:3, 12; రోమా. 9:7-9
2ᵇ ఆది. 25:23-26; రోమా. 9:10-13
2ᶜ ఆది. 29:35; 49:8-10; 1 దిన. 5:2; హెబ్రీ. 7:14; ప్రక. 5:5
2ᵈ ఆది. 35:22-26; 37:26; 44:14; 49:2, 28; 50:24; 1 దిన. 5:2

---

అవసరం లేదు గనుక మార్కు యొక్క వృత్తాంతము అత్యంత సరళమైనది. లూకా సువార్త, ఈ భూమి మీద ఇప్పటివరకు జీవించిన వారందరిలోకెల్లా ఒకే ఒక్క సరియైన మరియు సాధారణమైన మనుష్యునిగా ఆయన యొక్క పూర్తి చిత్రపటాన్ని మన ఎదుట ఉంచుతుంది; అట్టి మనుష్యునిగా ఆయన మానవాళి యొక్క రక్షకుడైయున్నాడు. యోహాను సువార్త ఆయనను దేవుని కుమారునిగా అనగా దేవుని ప్రజలకు జీవమైనట్టి స్వయానా దేవునిగా బహిరంగపర్చును. నాలుగు సువార్తలలో, మత్తయి మరియు లూకాలో వంశావళి గ్రంథస్థము చేయబడింది; మార్కు మరియు యోహానులలో వంశావళి గ్రంథస్థము చేయబడలేదు. యేసు రాజని, అనగా పాత నిబంధనలో ప్రవచింపబడిన దేవుని క్రీస్తని సాక్ష్యమిచ్చుటకుగాను, ఆయన దావీదు సింహాసనమునకు సరియైన వారసుడని ఋజువుపర్చుటకు ఈ రాజు యొక్క పూర్వ చరిత్రను మరియు హోదాను మత్తయి మనకు చూపించవలసియున్నది. యేసు, మానవాళికి రక్షకునిగా ఉండుటకు అర్హత కలిగినవాడని ధృవీకరించుటకై, యేసు సరియైన మరియు సాధారణమైన మనుష్యుడని ఋజువుపర్చుటకుగాను, ఈయన వంశావళిని లూకా చూపించవలసి యుండెను. ఒక సేవకుని యొక్క గ్రంథస్థమునకై అయన యొక్క మూలమును, మార్కు మనకు చెప్పనవసరం లేదు. యేసు స్వయానా దేవుడైయున్నాడని తెలియపర్చుటకు కూడా, యోహాను, ఆయన యొక్క మానవ వంశావళిని ఇవ్వనవసరం లేదు; దానికి బదులుగా, దేవుని వాక్యముగా ఆయనే ఆదియందున్న దేవుడని అతడు ప్రకటించుచున్నాడు.

క్రీస్తు రాజుగానున్న రాజ్యము అబ్రాహాము వంశస్థుల యొక్క సమకూర్పెయున్నది, అనగా శరీరమందును, విశ్వాసమందును అతని వంశస్థులైనవారి యొక్క సమకూర్పెయున్నది. గనుకనే, మత్తయిలోని క్రీస్తు వంశావళి, సృష్టించబడిన సంతతికి తండ్రియైన ఆదాముతో కాదుగాని పిలువబడిన సంతతికి తండ్రియైన అబ్రాహాముతో ప్రారంభమగును. దేవుని రాజ్యము, ఆదాములో నుండి వచ్చిన సృష్టించబడిన జాతితో నిర్మించబడదుగాని, నిజమైన ఇశ్రాయేలీయులను (రోమా. 9:6-8) మరియు క్రీస్తునందున్న విశ్వాసులను కలుపుకొనియున్న (గల. 3:7, 9, 29) అబ్రాహాములోనుండి వచ్చిన పిలువబడిన జాతితో నిర్మించబడును. మానవాళికి రక్షకునిగా ఉండుటకు అర్హత కలిగిన సరియైన మనుష్యునిగా యేసు ఉన్నాడని ఆయన వంశావళిని చూపిస్తూ, దానిని ఋజువుపర్చుటకుగాను, మానవాళి యొక్క మొదటి తరమువాడైన ఆదాము వరకునున్న ఆయన వంశావళి యొక్క జాడను లూకా కనుగొనెను.

1[2] యేసు సరైన మనుష్యుడని ఋజువు పరచునటువంటి, లూకా చేత ఇవ్వబడిన ఆయన వంశావళిలో క్రీస్తు అనే బిరుదు పేర్కొనబడలేదు (లూకా 3:23-38). అయితే, ఆయన రాజని, అనగా దేవుని క్రీస్తని ఋజువుచేయు మత్తయి చేత ఇక్కడ ఇవ్వబడిన ఆయన వంశావళిలో, క్రీస్తు అనే బిరుదు మరలా మరలా నొక్కి ఒక్కాణించబడెను (1:16-17 వ. లు).

1[3] సొలొమోను, దావీదు యొక్క సింహాసనమును మరియు రాజ్యమును స్వతంత్రించుకొను దావీదు కుమారునిగా ఉన్న క్రీస్తునకు సాదృశ్యమై ఉన్నాడు (2 సమూ. 7:12-13; లూకా. 1:32-33). క్రీస్తునకు సాదృశ్యముగానున్న సొలొమోను ప్రాముఖ్యముగా రెండు పనులు చేసెను: రాజ్యమునందు దేవుని ఆలయమును అతడు నిర్మించెను (1 రాజు. 6:2) మరియు జ్ఞానవాక్యము మాట్లాడెను (1 రాజు. 10:23-24; మత్తయి 12:42). క్రీస్తు ఈ సాదృశ్యమును నెరవేరుస్తూ, దేవుని రాజ్యములో దేవుని నిజమైన ఆలయమును అనగా సంఘమును ఇప్పుడు నిర్మించుచున్నాడు మరియు జ్ఞానవాక్యమును మాట్లాడియుండెను.

1[4] ఇస్సాకు, అబ్రాహామునకు దేవుడిచ్చిన వాగ్దానమును మరియు ఆశీర్వాదమును స్వతంత్రించుకొను అబ్రాహాము కుమారునిగానున్న క్రీస్తునకు సాదృశ్యమైయున్నాడు (ఆది. 22:17-18; గల. 3:16,13). క్రీస్తునకు సాదృశ్యముగానున్న ఇస్సాకు కూడా ప్రాముఖ్యముగా రెండు పనులు చేసెను: అతడు తన మరణము వరకు తన తండ్రికి విధేయత చూపెను మరియు మరణము నుండి పునరుత్థానమాయెను (ఆది. 22:9-10; హెబ్రీ. 11:19), మరియు రిబ్కాను, అనగా ఒక అన్యురాలిని తన భార్యగా చేసుకొనెను (ఆది. 24:61-67). క్రీస్తు ఈ సాదృశ్యమును నెరవేరుస్తూ, చంపబడి దేవునికి అర్పించబడెను మరియు మరణము నుండి పునరుత్థానమయ్యెను, మరియు అన్యులలోనుండి వచ్చిన సంఘమును తన వధువుగా ఆయన చేసుకొనుచున్నాడు.

2[1] అబ్రాహాము ఎనిమిది మంది కుమారులను కనెను (ఆది. 16:15; 21:2-3; 25:2). ఆ ఎనిమిది మందిలో ఇస్సాకు మాత్రమే వాగ్దాన సంతానముగా ఎంచబడెను (రోమా. 9:7-8). కాబట్టి, అబ్రాహామునకును, అతనికిని ఇవ్వబడిన వాగ్దానమును నెరవేర్చుటకుగాను క్రీస్తు అతని వంశస్థుడైయున్నాడు (ఆది. 22:18; 26:4).



**3** యూదా [1]తామారునందు [2a]పెరెసును, జెరహును కనెను; పెరెసు [b]ఎస్రోమును
కనెను, ఎస్రోము అరామును కనెను;
**4** అరాము అమ్మీనాదాబును కనెను, అమ్మీనాదాబు నయస్సోనును కనెను, నయస్సోను
శల్మానును కనెను;
**5** శల్మాను [1a]రాహాబునందు బోయజును కనెను, [2b]బోయజు [3c]రూతునందు ఓబేదును
కనెను, ఓబేదు [4d]యెష్షయిని కనెను;

3ᵃ ఆది. 38:6-30; 1 దిన. 2:4
3ᵇ రూతు 4:18-21; 1 దిన. 2:5, 9-12
5ᵃ యెహో. 2:1; 6:22-23, 25; హెబ్రీ. 11:31
5ᵇ రూతు 4:21, 13, 17
5ᶜ రూతు 1:15-17; 2:11-12; 4:10-13; పో. చూ. ద్వితీ. 23:3
5ᵈ రూతు 4:21; 1 దిన. 2:12; యెష. 11:1, 10

---

2[2] ఇస్సాకు, ఏశావు మరియు యాకోబు అను కవల పిల్లలను కనెను (ఆది. 25:21-26). కాని యాకోబు మాత్రమే దేవుని చేత ఏర్పరచబడెను (రోమా. 9:10-13). కాబట్టి, అబ్రాహామునకును, ఇస్సాకునకును అతనికిని ఇవ్వబడిన వాగ్దానమును నెరవేర్చుటకుగాను క్రీస్తు అతని వంశస్థుడైయున్నాడు (ఆది. 22:18; 26:4; 28:14).

2[3] వాగ్దాన సంతానము యొక్క జ్యేష్ఠత్వపు హక్కు ఏమిటనగా రెండంతల భూభాగము, యాజకత్వము మరియు రాచరికము. రూబేను, యాకోబు జ్యేష్ఠకుమారునిగా, జ్యేష్ఠత్వపుహక్కును వారసత్వముగా పొందుకొని ఉండాల్సింది. కాని అతని జారత్వమువలన అతడు జ్యేష్ఠత్వపుహక్కును కోల్పోయెను (ఆది. 49:3-4; 1 దిన. 5:1-2). రెండంతల భూభాగము, మనష్షే మరియు ఎఫ్రాయిము అనబడు తన ఇద్దరు కుమారుల ద్వారా యోసేపుకు వెళ్ళింది (యెహో. 16—17); యాజకత్వము లేవీకి వెళ్ళింది (ద్వితీ. 33:8-10); మరియు రాచరికము యూదాకు ఇవ్వబడెను (ఆది. 49:10; 1 దిన. 5:2). గనుక, దేవుని రాజ్యమునకు రాజైన క్రీస్తు, యూదా వంశస్థుడై యున్నాడు (హెబ్రీ. 7:14); అట్టి వానిగా, ఆయన రాజ్యమును వారసత్వముగా పొందుకొనును.

2[4] ఈ వంశావళిలో ఇస్సాకు సహోదరులుగాని, యాకోబు సహోదరుడుగాని పేర్కొనబడలేదుగాని యూదా సహోదరులు మాత్రమే పేర్కొనబడిరి, ఎందుకనగా, యూదా సహోదరులు మాత్రమే దేవుని చేత ఏర్పరచబడిరి.

3[1] ఆదాము వంశావళిలో ఏ స్త్రీ కూడా గ్రంథస్థం చేయబడలేదు (ఆది. 5:1-32), కాని క్రీస్తు యొక్క ఈ వంశావళిలో ఐదుగురు స్త్రీలు పేర్కొనబడిరి. ఈ ఐదుగురిలో ఒక్కరు మాత్రమే పవిత్రమైన కన్యక—మరియ; ఈమె, ఏర్పరచబడిన సంతతికి చెందిన వంశస్థురాలైయుండెను. ఆమెలోనుండి, క్రీస్తు నేరుగా జన్మించెను (16 వ.). మిగిలిన వారిలో, అనగా తామారు, రాహాబు, రూతు (5 వ.) మరియు ఊరియాకు భార్యగా నుండిన బత్షెబ (6 వ.) అనువారిలో కొందరు అన్యులైయుండిరి, కొందరు పునర్వివాహము చేసుకొనినవారైయుండిరి మరియు ముగ్గురు పాపులుగా కూడా ఉండిరి. తామారు వావివరసలులేని సంబంధము పెట్టుకొనెను, రాహాబు వేశ్యయైయుండెను మరియు బత్షెబ వ్యభిచరించెను. క్రీస్తు యూదులకు సంబంధించిన వాడు మాత్రమేగాక, అన్యులకు, ఇంకా చెప్పాలంటే పాపులకు కూడా సంబంధించినవాడైయున్నాడని మరియు ఘోరమైన పాపులకు రాజఠీవిగల రక్షకుడని ఇది సూచించుచున్నది. తామారు యూదా కోడలైయుండెను. అక్రమ సంబంధము ద్వారా యూదా ఆమెతో పెరెసును మరియు జెరహును కనెను (ఆది. 38:6-30). ఇది ఎట్టి దుష్టత్వము!

3[2] పెరెసు మరియు జెరహు కవలలైయుండిరి. ప్రసవ సమయమున జెరహు తన చేతిని బయటికి చాచెను మరియు అతడు జ్యేష్ఠుడగునని సూచించుచూ, మంత్రసాని ఎఱ్ఱనూలుతో ఆ చేతికి గుర్తుపెట్టెను. ఏదేమైనప్పటికీ, జ్యేష్ఠుడుగా ఉండుటకు, అతని కంటే ముందుగా పెరెసు వచ్చెను (ఆది. 38:27-30). పెరెసు మానవుని చేత ఏర్పరచబడలేదు గాని దేవుని చేత పంపబడెను, ఇది, మానవుని ఏర్పాటు వలన కాదు గాని దేవుని ఏర్పాటు వలన జరిగెనని ఋజువు చేయుచున్నది.

5[1] రాహాబు, శాశ్వతముగా దేవుని చేత శపింపబడిన స్థలమైయున్న యెరికోలో (యెహో. 6:26) వేశ్యగానుండెను (యెహో. 2:1). ఆమె, దేవుని వైపునకును దేవుని ప్రజల వైపునకును తిరిగి (యెహో. 6:22-23, 25; హెబ్రీ. 11:31), అగ్ర గోత్రమైన యూదా గోత్రపు నాయకుడైన శల్మానును వివాహము చేసుకొనిన తరువాత (1 దిన. 2:10-11), ఆమె దైవవ్యక్తత గల భక్తిపరుడైన బోయజును కనెను మరియు ఇతని నుండే క్రీస్తు వచ్చెను. మన నేపథ్యం ఏదైనప్పటికీ మనము దేవుని వైపునకు మరియు ఆయన ప్రజల వైపునకు తిరిగి, దేవుని ప్రజలలోని సరైన వ్యక్తులతో జతచేయబడినప్పుడు, మనము సరైన ఫలమును ఉత్పత్తి చేయుదుము మరియు క్రీస్తుని జ్యేష్ఠత్వపుహక్కు యొక్క ఆస్వాదనలో పాలొందెదము.

5[2] బోయజు, తన బంధువు యొక్క వారసత్వ సంపదను విమోచించెను మరియు ఆ బంధువు వలన విధవరాలైన స్త్రీని వివాహము చేసుకొనెను (రూతు 4:1-17). అలా చేయుట చేత అతడు క్రీస్తు యొక్క ప్రసిద్ధిగాంచిన పితరుడాయెను, క్రీస్తునకు ఒక గొప్ప సహచరునిగానాయెను.

5[3] రూతు యొక్క మూలము వావివరసులులేని సంబంధమైయుండెను, ఎందుకనగా ఆమె మోయాబు గోత్రమునకు చెందియుండెను (రూతు 1:4). ఈ

ఫిలేమోను పత్రిక నుండి

ఈ పుస్తకమంతయు ఇక్కడ చూపబడుచున్నది

ఉదాహరణగా ఇవ్వబడిన టెక్స్టు భాగము

పౌలు

# ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక

గ్రంథకర్త: అపొస్తలుడైన పౌలు సహోదరుడైన తిమోతితో కలిసి వ్రాసెను (1. వ.).

వ్రాసిన కాలము: సుమారుగా క్రీ. శ. 64, పౌలు రోమాలో తనయొక్క మొదటి ఖైదు నుండి విడుదలగుటకు కొద్దిగా ముందు (9, 22. వ. లు). వ్రాసిన స్థలము: రోమాలోని ఒక చెరసాల; దీనికి ముందున్న వచనములను చూడుము.

గ్రహీతలు: ఫిలేమోను, అప్పియ, అర్ఖిప్పు మరియు వారి ఇంటనున్న సంఘము (1-2 వ. లు).

అంశము: నూతన మనుష్యునిలో విశ్వాసులకున్న సమాన స్థాయికి గల ఉదాహరణ

## I. పరిచయము
1:1-3

1 క్రీస్తుయేసు [a]ఖైదీయైన పౌలు మరియు సహోదరుడైన [b]తిమోతి మా ప్రియుడును [c]జతపని
వాడునైన ఫిలేమోనుకును
2 [a]సహోదరియైన [1]అప్పియకును, మన [b]తోడిసైనికుడైన [1c]అర్ఖిప్పునకును, నీ ఇంట ఉన్న
[2d]సంఘమునకును శుభమని చెప్పి వ్రాయునది:
3 మన తండ్రియైన దేవునినుండియు ప్రభువైన యేసుక్రీస్తునుండియు కృపయు సమాధానమును
మీకు కలుగును గాక.

## II. ఒక సహోదరునిగా ఉండుటకై తిరిగి జన్మించిన బానిస
4-16 వ. లు

4 ప్రభువైన యేసుయెడలను సమస్త పరిశుద్ధులయెడలను నీకు గల [1]ప్రేమనుగూర్చియు
విశ్వాసమునుగూర్చియు నేను విని
5 ఎల్లప్పుడు నా దేవునికి [a]కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు,
6 క్రీస్తు [1]నిమిత్తము [2]మీయందున్న [3]ప్రతి సద్విషయమై ఇతరులకు [4]సంపూర్ణ [a]పరిజ్ఞానము
కలుగునట్లు నీ విశ్వాసమును గూర్చిన సహవాసము కార్యకారి కావలయునని నా ప్రార్థనలయందు
నిన్నుగూర్చి [b]పేర్కొనుచున్నాను.

1[a] ఫిలే. 9; ఎఫె. 3:1
1[b] 1 తిమో. 1:2; 1 థెస్స. 1:1; 3:2
1[c] ఫిలే. 24; రోమా. 16:3, 21
2[a] రోమా. 16:1
2[b] ఫిలి. 2:25
2[c] కొలొ. 4:17
2[d] రోమా. 16:5; 1 కొరి. 16:19; కొలొ. 4:15
5[a] రోమా. 1:8
6[a] ఫిలి. 1:10; కొలొ. 1:9; 3:10
6[b] ఎఫె. 1:19

---

2[1] ఈ పత్రిక యొక్క కుటుంబ సంబంధమైన స్వభావము ప్రకారంగా, అప్పియ ఫిలేమోను యొక్క భార్యయుండాలి మరియు అర్ఖిప్పు అతని కుమారుడైయుండాలి.

2[2] ఫిలేమోను కొలొస్సయిలో నివసించెను (2 వ. పో. చూ. కొలొ. 4:17; 10 వ. పో. చూ. కొలొ. 1:2; 4:9) మరియు చరిత్ర ప్రకారంగా అక్కడి సంఘమునకు అతడు పెద్దయైయుండెను. కొలొస్సయిలోని సంఘము అతని ఇంటిలో కూడుకొనియుండాలి. గనుక, అది అతని ఇంట ఉన్న సంఘమైయుండెను.

4[1] ఒక విశ్వాసి జీవితములోని ప్రారంభపు దశలో, మొదటిగా విశ్వాసమొచ్చును పిమ్మట, విశ్వాసములోనుండి ప్రేమ ఉత్పన్నమగును (గల. 5:6; ఎఫె. 1:15; కొలొ. 1:3; 1 తిమో. 1 లోని 14[2]వ నోట్‌ను మరియు ఎఫె. 6లోని 23[3]వ నోట్‌ను చూడుము). కాని ఇక్కడ మొదటిగా ప్రేమ పిమ్మట విశ్వాసము పేర్కొనబడెను, ఎందుకనగా ఈ పత్రికలో చెప్పబడినటువంటి విశ్వాసుల యొక్క సమానమైన హోదా అనే విషయము విశ్వాసములో నుండి ఉత్పన్నమగు ప్రేమకు సంబంధించిన విషయమైయున్నది. నూతన మనుష్యునిలో అవయవములు విశ్వాసమునందు ఒకరినొకరు ప్రేమించుకొనెదరు (తీతు 3:15). వారి బాంధవ్యము విశ్వాసము ద్వారా వచ్చే ప్రేమకు సంబంధించినది. ఫిలేమోను యొక్క విశ్వాసమును గూర్చిన సహవాసమును అపొస్తలుడు



7 [1]ఏలయనగా [a]సహోదరుడా, పరిశుద్ధుల [2b]అంతఃకరణములు నీ ద్వారా [3c]తెప్పరిల్లినందున
నీ ప్రేమనుబట్టి నాకు విశేషమైన [d]సంతోషమును [e]ప్రోత్సాహమును కలిగెను.
8 కావున [a]యుక్తమైనదానినిగూర్చి నీకు [b]ఆదేశించుటకు క్రీస్తునందు నాకు బహు [c]ధైర్యమున్నను,
9 [1]వృద్ధుడను ఇప్పుడు క్రీస్తుయేసు [2a]ఖైదీయునైయున్న పౌలను నేను ప్రేమనుబట్టి [b]బ్రతిమాలు
కొనుట మరి మంచిదనుకొనుచున్నాను.
10 నా [a]బంధకములలో నేను [1b]కనిన నా [c]బిడ్డయగు [2d]ఒనేసిము విషయమై నిన్ను బ్రతిమాలు
కొనుచున్నాను,
11 అతడు మునుపు నీకు [1]నిష్ప్రయోజనమైనవాడేగాని, ఇప్పుడు నీకును నాకును [2]ప్రయోజన
కరమైనవాడాయెను.
12 అతనిని నీయొద్దకు తిరిగి పంపియున్నాను—అతడు, నా [1]హృదయము వంటివాడు—

7[a] ఫిలే. 20, 15; మత్తయి 23:8; లూకా 22:32; యోహాను 21:23; గల. 6:18; ప్రక. 1:9
7[b] ఫిలే. 12, 20
7[c] ఫిలే. 20; 2 తిమో. 1:16
7[d] ఫిలి. 2:2
7[e] 2 కొరి. 7:4, 13; కొలొ. 4:11
8[a] ఎఫె. 5:4
8[b] 1 తిమో. 1:18
8[c] 2 కొరి. 3:12
9[a] ఫిలే. 1
9[b] రోమా. 12:1
10[a] ఫిలే. 13; ఫిలి. 1:7
10[b] 1 కొరి. 4:14-15; గల. 4:19
10[c] 1 తిమో. 1:2
10[d] కొలొ. 4:9

---

ప్రశంసించెను (6 వ.) మరియు అతని ప్రేమచేత ప్రోత్సహించబడెను (7 వ.); అట్లు, ఈ ప్రేమను బట్టి ఒనేసిమును స్వీకరించుమని ఫిలేమోనును వేడుకొనెను (9 వ.). ఈ రెండు సుగుణములు ఇక్కడ కలిపి పేర్కొనబడెను; ప్రభువు పట్ల మాత్రమే కాక పరిశుద్ధులందరి పట్ల ఫిలేమోను రెండింటిని కలిగియుండెను.

6[1] అక్ష., కై, పట్ల. మనలోని ఆత్మసంబంధమైన మరియు దైవికమైనటువంటి ప్రతి శ్రేష్ఠమైన విషయము కూడా క్రీస్తుకై, క్రీస్తు పట్ల, క్రీస్తు నిమిత్తమై ఉన్నాయి. విశ్వాసులందరి పట్ల ఫిలేమోనుకు గల విశ్వాసమును గూర్చిన సహవాసము, పరస్పర పాలుపంపులు, పంచుకోవడము అనునవి మనలో ఉన్న సద్విషయములన్నిటిని గూర్చిన సంపూర్ణ పరిజ్ఞానము, సంపూర్ణ గ్రహింపు యొక్క మూలకము మరియు మండలమునందు వారిలో ప్రభావంతమవ్వవలెనని అపొస్తలుడు ప్రార్థించెను; ఇది క్రీస్తు నిమిత్తమై విశ్వాసులలోనున్న ఆత్మసంబంధమైన మరియు దైవికమైన ప్రతి సద్విషయమును వారు అంగీకరించునట్లుగా, ప్రశంసించునట్లుగా మరియు గుర్తించునట్లుగా చేయును.

6[2] కొన్ని ప్రాచీన చేవ్రాతప్రతులలో ఇదే పదము మనయందున్న అని వ్రాయబడినది.

6[3] స్వాభావికమైన విషయములు కాదు (పో. చూ. రోమా. 7:18) గాని ప్రభువైన యేసు పట్ల ఫిలేమోను కలిగియున్న ప్రేమ మరియు విశ్వాసము వంటి ఆత్మసంబంధమైన మరియు దైవికమైన సద్విషయములు. ఈ సద్విషయములు, పునర్జన్మింపబడిన విశ్వాసులమైయున్న మనలో ఉన్నాయి గాని స్వాభావిక మనుష్యులలో లేవు.

6[4] అనగా, అనుభవము ద్వారా సంపూర్ణ అంగీకారము, సంపూర్ణ ప్రశంస మరియు సంపూర్ణ గుర్తింపు కలుగునట్లు.

7[1] ఏలయనగా అను పదము ఫిలేమోను యొక్క విశ్వాసము పరిశుద్ధులలో ప్రభావంతమవ్వవలెనని అపొస్తలుడు ప్రార్థించుటకు గల కారణమును పరిచయము చేయును (6 వ.); ఆ కారణమేమిటనగా ఫిలేమోను ప్రేమ పరిశుద్ధుల అంతర్భాగములను తాజా పరచియుండెను మరియు ఇందువలన అపొస్తలునకు అధికమైన సంతోషమును మరియు ప్రోత్సాహమును కలుగజేసెను.

7[2] అక్ష., ఆంత్రములు.

7[3] ఊరడించబడి నందున, ఉల్లాసపరచబడి నందున.

9[1] లేక, రాయబారినైయున్న (ఎఫె. 6:19).

9[2] ఇక్కడి ఖైదీ, 23వ వచనములోని తోడి ఖైదీ మరియు 13వ వచనములోని *బంధకములు* అను పదములు సూచించుచున్నదేమిటనగా అపొస్తలుడు మొదటిసారిగా రోమాలో చెరసాలలోవేయబడినప్పుడు ఈ పత్రిక వ్రాయబడియుండెను. 2 తిమో. 4లోని 6[2]వ నోట్‌ను చూడుము.

10[1] ఆత్మ ద్వారా దేవుని యొక్క నిత్య జీవముతో (యోహాను 3:3; 1:13).

10[2] ఈ నామమునకు గ్రీకులో *లాభసాటియైన, ఉపయోగకరమైన, సహాయకరమైన* అని అర్థము; ఇది బానిసలకు సర్వసాధారణమైన నామమైయుండెను. ఫిలేమోనుచేత కొనబడిన అతడు, రోమీయుల చట్టము ప్రకారముగా ఎట్టి హక్కులు లేని బానిసైయుండెను. అతడు తన యజమానుని నుండి పారిపోయెను, అట్లు మరణముచేత శిక్షింపదగిన నేరమును చేసెను. అతడు అపొస్తలునితో పాటు రోమానందు చెరసాలలోనున్నప్పుడు, అతని ద్వారా రక్షింపబడెను. ఇప్పుడు అపొస్తలుడు ఈ పత్రికతోపాటుగా అతనిని తన యజమానునివద్దకు తిరిగిపంపెను.

11[1] లేక, నిరుపయోగమైనవాడే. ఒనేసిము ఫిలేమోను వద్దనుండి పారిపోవుటను సూచించుచున్నది.

11[2] లేక, ఉపయోగకరమైన వాడాయెను. ఎందుకనగా ఒనేసిము పరివర్తముచెందియున్నాడు మరియు ఫిలేమోను వద్దకు తిరిగివెళ్ళుటకు ఇష్టపడుచుండెను.

12[1] అక్ష., ఆంత్రములు; ఆంతరంగిక ఆప్యాయతను, దయారసమును, కనికరములను

13[a] ఫిలే. 10
14[a] 2 కొరి. 9:7; 1 పేతు. 5:2
14[b] పో. చూ. రోమా. 12:8
15[a] 1 కొరి. 7:22
15[b] ఫిలే. 7; కొలొ. 4:9; 1 తిమో. 6:2
15[c] ఎఫె. 6:5; కొలొ. 3:22

**13** నేను సువార్త కొరకు [a]బంధకములలో ఉండగా నీకు ప్రతిగా అతడు నాకు పరిచారము
చేయు నిమిత్తము నాయొద్ద అతనిని ఉంచుకొనవలెనని ఉంటిని.
**14** అయితే నీ ఉపకారము [a]బలవంతముచేతనైనట్టు కాక [b]స్వేచ్ఛాపూర్వకమైనదిగా ఉండవలెనని,
నీ [1]సమ్మతి లేక ఏమియు చేయుటకు నాకిష్టము లేదు.
**15** [1]ఏలయనగా [2]అతడికమీదట [a]బానిసగా ఉండక బానిసకంటె [3]ఎక్కువవాడుగాను, [4]ప్రియ
[b]సహోదరుడుగాను విశేషముగా నాకుండగా, [5c]శరీర విషయమును ప్రభువు విషయమును నీకు
ఇంకెంతెక్కువగా ఉండును,
**16** నీవతనిని ఎల్లప్పుడు [1]పూర్తిగా సొంతము చేసికొనుటకే [2]కాబోలు అతడు కొద్దికాలము
నిన్ను ఎడబాసియుండెను.

---

సూచించుచూ, 7, 20 వచనములలో (*అంతః కరణములు*), ఫిలి. 1:8లో (*అంతర్భాగములు*), ఫిలి. 2:1లో (*దయారసము*) మరియు కొలొ. 3:12లో ఉన్నట్లుగా (*అంతర్భాగములు*). పౌలు యొక్క ఆంతరంగిక ఆప్యాయత మరియు కనికరములు ఒనేసిముతో పాటుగా ఫిలేమోను వద్దకు వెళ్ళెను.

**14**[1] మన సమ్మతి లేకుండా ప్రభువు ఏమియు చేయనట్లుగానే.

**15**[1] *ఏలయనగా* అనునది 12వ వచనములోని పంపుటకు గల కారణమును పరిచయము చేయును.

**15**[2] ఈ చిన్న పత్రిక, క్రీస్తు దేహము యొక్క అవయములన్నిటికి సంబంధించి దేవుని నిత్య జీవము విషయములోను దైవిక ప్రేమ విషయములోను ఉన్న సమానత్వమును మనకు చూపించే ప్రత్యేకమైన ఉద్దేశమును నెరవేర్చును. పౌలు ఏ యుగములోనైతే జీవించెనో, అర్ధభాగము ఆటవికముగా ఉన్న ఆ యుగములో, క్రీస్తుని జీవము విశ్వాసుల మధ్యన ఉన్న బానిసత్వము అనే బలమైన ఆచారమును కొట్టివేసెను. పతనమైన మానవాళి నడుమన ఉన్న దుష్టమైన సామాజిక క్రమము అప్రయత్నముగానే విస్మరించబడునంతగా క్రైస్తవ సహవాసము కొరకైన ప్రేమ అనే భావము శక్తివంతముగాను ప్రబలమైనదిగాను ఉండెను గనుక, ఆచారమునుండి సంస్థాపరమైన విమోచనమును కలుగజేయుట కొరకైన ఏ అవసరతయైనను నివారించబడెను. దైవిక జననమును బట్టి మరియు వారు దైవిక జీవముచేత జీవించుటనుబట్టి, క్రీస్తునందున్న విశ్వాసులందరూ సంఘమునందు సమానమైన హోదాను కలిగియుండిరి; ఈ సంఘమే క్రీస్తునందు నూతన మనుష్యుడైయుండెను మరియు ఇందులో స్వంతంత్రులకు మరియు బానిసలకు మధ్యన ఎట్టి వివక్ష లేదు (కొలొ. 3:10-11). ఇది మూడు వాస్తవములపై ఆధారపడియుండెను: (1) ఒక్క నూతన మనుష్యుని సృష్టించుట కొరకై సిలువపై క్రీస్తు యొక్క మరణము వివిధ జీవన విధానములలోని న్యాయవిధులను కొట్టివేసెను (ఎఫె. 2:14-15); (2) మనమందరము క్రీస్తులోనికి బాప్తిస్మమునొందితిమి మరియు ఎట్టి విభేదములు లేక ఆయనలో ఒక్కటి చేయబడితిమి (గల. 3:27-28); మరియు (3) నూతన మనుష్యునిలో క్రీస్తే అందరును అందరిలోను ఉన్నవాడైయున్నాడు (కొలొ. 3:11). సమానమైన సహవాసమునందలి అట్టి ప్రేమతో కూడిన అట్టి జీవము (తీతులోని) సంఘమునందు సరియైన క్రమమును కొనసాగించుటకును, (1 తిమోతిలోని) సంఘమును గూర్చిన దేవుని గృహపాలనను నెరవేర్చుటకును మరియు (2 తిమోతిలోని) సంఘము యొక్క క్షీణతకు సంబంధించిన ప్రవాహమునకు విరుద్ధముగా నిలువబడుటకును బహు సమర్థతను కలిగియున్నది. నూతన నిబంధనలోని క్రమములో ముందున్న మూడు పత్రికల తరువాత ఈ పత్రిక పెట్టబడుట ప్రభువు యొక్క సార్వభౌమత్వమే.

**15**[3] లేక, బానిసకంటే అధికమైనవాడు. ఒనేసిము ఒక స్వతంత్రుడి కంటే అధికమైనవాడైయుండెను—అతడు ఒక ప్రియ సహోదరుడైయుండెను.

**15**[4] ఇక్కడి *ప్రియ సహోదరుడు*, *సహోదరి* (2 వ.), *మా ప్రియుడును జతపనివాడును* (1 వ.), *తోడి యోధుడు* (2 వ.), *నా జతపనివారు* (24 వ.), *నా తోడి ఖైదీ* (23 వ.), మరియు *నీతో పాలివాడు* (17 వ.) అనునవన్నియు సన్నిహితమైన పదజాలములైయున్నాయి; ఇవి, నూతన మనుష్యునిలోని అవయవములతో అపొస్తలునికున్న బాంధవ్యమునకు సంబంధించిన అతని సన్నిహితమైన భావమును సూచించుచున్నవి.

**15**[5] అనగా, శరీరమునందు ఒక బానిసగా మరియు ప్రభువునందు ఒక సహోదరునిగా. శరీరమునందు ఒనేసిము ఒక బానిసగా ఒక సహోదరుడైయుండెను మరియు ప్రభువునందు అతడు ఒక సహోదరునిగా ఒక బానిసయైయుండెను.

**16**[1] అతణ్ణి సంపూర్ణముగా సొంతము చేసుకొనుటకే.

**16**[2] *కాబోలు* అనునది దీనత్వమునకు వాడబడే పదజాలము మాత్రమే కాదు గాని ఎటువంటి దురభిమానమును చూపించని పదజాలము కూడా అయ్యున్నది.



17[a] 2 కొరి. 8:23
19[a] 1 కొరి. 16:21; గల. 6:11
20[a] ఫిలే. 7
20[b] ఫిలే. 7
21[a] 2 కొరి. 2:3
22[a] 2 కొరి. 1:10; ఫిలి. 1:20
22[b] హెబ్రీ. 13:19
22[c] అపొ. 28:23
23[a] రోమా. 16:7; కొలొ. 4:10
23[b] కొలొ. 1:7; 4:12
24[a] ఫిలే. 1
24[b] అపొ. 12:12, 25; కొలొ. 4:10
24[c] అపొ. 19:29; కొలొ. 4:10
24[d] కొలొ. 4:14; 2 తిమో. 4:10
24[e] కొలొ. 4:14; 2 తిమో. 4:11
25[a] గల. 6:18; ఫిలి. 4:23
25[b] 2 తిమో. 4:22

### III. నూతన మనుష్యుని అంగీకారము కొరకై ఒక సహోదరుడు సిఫారసు చేయబడుట
### 17-22 వ. లు

**17** కాబట్టి నీవు [1]నన్ను నీ [2a]భాగస్వామిగా ఎంచినయెడల నన్ను చేర్చుకొన్నట్టు అతనిని
చేర్చుకొనుము.
**18** అతడు నీకు ఏ [1]నష్టమైనను కలుగజేసినయెడలను, నీకు ఏమైన ఋణమున్నయెడలను,
దానిని [2]నా ఖాతాకు లెక్కగట్టుము.
**19** పౌలను నేను నా [a]స్వహస్తముతో ఈ మాట వ్రాసియున్నాను: అది నేనే [1]తీర్తును; అయినను
[2]నీకు నీవే నాకు ఋణపడియున్నావని నేను నీకు చెప్పనక్కరలేదు సుమి.
**20** అవును, [a]సహోదరుడా, ప్రభువునందు నీ నుండి నాకు [1]ప్రయోజనము కలుగనిమ్ము,
క్రీస్తునందు నా [2]అంతఃకరణములను [3b]తెప్పరిల్లజేయుము.
**21** నేను చెప్పినవాటి కంటె నీవు ఎక్కువగా చేతువని ఎరిగి నీ విధేయతయందు [a]నమ్మకముతో
నీకు వ్రాసియున్నాను.
**22** మీ [a]ప్రార్థనల ద్వారా నేను మీకు [1b]అనుగ్రహింపబడుదునని [2]నిరీక్షించుచున్నాను గనుక
ఇదే సమయములో నా నిమిత్తము [c]బసను కూడ సిద్ధము చేయుము.

### IV. ముగింపు
### 23-25 వ. లు

**23** క్రీస్తుయేసునందు నా [a]తోడి ఖైదీయైన [1b]ఎపఫ్రా,
**24** నా [a]జతపనివారైన [b]మార్కు, [c]అరిస్తార్కు, [d]దేమా, [e]లూకా నీకు వందనములు చెప్పుచున్నారు.
**25** ప్రభువైన యేసుక్రీస్తు [1a]కృప మీ [2b]ఆత్మతో ఉండును గాక[3].

---

**17**[1] ఇది ఎలా ఉన్నదనగా దాని పెద్దలతో పాటుగానున్న ఒక స్థానిక సంఘము ప్రభువుతో ఒక భాగస్వామ్యమునందు ఉండి, ప్రభువు వారికి క్రొత్తగా రక్షింపబడినవారిని అప్పగించునట్లుగానే ఉన్నది; స్వస్థపరచబడిన వాని విషయములో మంచి సమరయుడు కూడా ఈలాగుననే చేసెను (లూకా 10:33-35).

**17**[2] ప్రభువునందున్న సహవాసము యొక్క లోతైన సంబంధమును ఇది సూచించుచున్నది.

**18**[1] ఒనేసిము తన యజమానుని మోసగించెనని ఇది సూచించుచున్నది.

**18**[2] ఒనేసిమును గూర్చి శ్రద్ధవహించుటలో, ప్రభువు మన కొరకు ఏమి చేయునో పౌలు అచ్చం దానినే చేసెను.

**19**[1] తనచేత విమోచింపబడిన వారికొరకు ప్రభువు సమస్తమును చెల్లించునట్లుగానే.

**19**[2] స్వయానా పౌలు ద్వారానే ఫిలేమోను రక్షింపబడెనని ఇది సూచించుచున్నది.

**20**[1] గ్రీకులో *ఒనాయిమెన్*; ఇది వినుటకు ఒనేసిముతో పోలికను కలిగియుండును (రెండు పదములకు ప్రయోజనకరమని అర్థము). ఇక్కడ, ఈ పదము ఒనేసిము అనే నామమునకు పరోక్ష సూచనయైయున్నది. "స్వయానా నిన్ను నీవే నాకు అచ్చియున్నావు, నీవు నాకు ఒనేసిమువు—గనుక, నీవు నాకు ప్రయోజనకరంగా ఉండాలి, అనగా, ప్రభువునందు నేను నీ నుండి లాభమును పొందుకొననివ్వాలి" అని పరోక్షముగా సూచించుచూ, ఇది పదములతో ఆటలాడుకొనుటైయున్నది.

**20**[2] అక్ష., 7వ వచనములో ఉన్నట్లుగా ఆంత్రములను. ఫిలేమోను పరిశుద్ధుల యొక్క అంతఃకరణములను తెప్పరిల్లజేసెను గనుక, ప్రభువునందు ఇప్పుడు తనకు కూడా అదే చేయుమని అతని పాలివాడు అతణ్ణి అడిగెను.

**20**[3] ఉపశమనమును కలుగజేయుము, ఉల్లసింపజేయుము.

**22**[1] తన సందర్శనము సంఘమునకు ఒక అనుగ్రహముగా ఉండునని పౌలు పరిగణించెను.

**22**[2] తాను నిర్బంధమునుండి విడుదలచేయబడి మరలా సంఘములను దర్శించెదననే ఈ ఆపేక్ష ఫిలి. 1:26లో మరియు 2:24లో కూడా వ్యక్తపరచబడెను.

**23**[1] ఎపఫ్రొదితు అను పదము యొక్క కుదింపు (ఫిలి. 2:25; 4:18).

**25**[1] అపొస్తలుడు ఎల్లప్పుడూ కూడా ప్రారంభములో మరియు ముగింపులో తన పత్రికలను పొందుకునేవారికి ప్రభువు యొక్క కృపతో వందనము చేసేవాడు. తాను వారికి వ్రాసిన దానిని నెరవేర్చుటకై ఈ కృప వారిని మరియు తనను కూడా సమర్థులనుగా

## ఫిలేమోను పత్రిక నుండి

### ఉదాహరణగా ఇవ్వబడిన టెక్స్టు భాగము

ఫిలేమోనుకు 25 1020

చేస్తుందనే (1 కొరి. 15:10) నమ్మకమును కలిగియుంటూ ప్రభువు యొక్క కృపలో అతడు విశ్వా సముంచెనని ఇది చూపించుచున్నది. అపొస్తలుడైన పౌలు యొక్క సంపూర్తిచేయు ప్రత్యక్షత అంతటి ఉన్నతమైన ప్రత్యక్షతను నెరవేర్చుటకై ఏ మానవ ప్రయత్నము కూడా ఉపయోగపడదు—దీని కొరకై ప్రభువు యొక్క కృప అవసరమైయున్నది.

**25**[2] గల. 6లోని 18[3]వ నోట్‌ను చూడుము.

**25**[3] కొన్ని ప్రాచీన చేవ్రాత ప్రతులలో ఆమేన్ అను పదము కలుపుబడియుండును.

## ఫుట్ నోట్లు

రికవరి వెర్షన్ లో 9,000కు పైగా విస్తృతమైన ఫుట్ నోట్లు ఉన్నాయి, ఇవి సత్యముయొక్క ప్రత్యక్షతను, ఆత్మసంబంధమైన వెలుగును మరియు జీవ సరఫరాను నొక్కి వొక్కాణిస్తాయి

మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, మనలను మన పాపములను క్షమించి సమస్త దుర్నీ తి నుండి మనలను పవిత్రపరచుటకుగాను ఆయన 4నమ్మదగినవాడును నీతిమంతుడును అయ్యున్నాడు. (1 యోహాను 1:9)

9[4] దేవుడు తన వాక్యము విషయములో నమ్మదగినవాడు (10 వ.) మరియు ఆయన కుమారుడైన యేసు యొక్క రక్తము విషయములో నీతిమంతుడు (7 వ.). క్రీస్తును బట్టి మన పాపములను ఆయన క్షమించునని మనకు చెప్పునటువంటి (అపొ. 10:43) ఆయన సువార్తలోని సత్య వాక్యమే ఆయన వాక్యమైయున్నది (ఎఫె. 1:13); మనలను మన పాపములను ఆయన క్షమించునట్లు ఆయన యొక్క నీతియుక్తమైన షరతులను క్రీస్తు యొక్క రక్తము నెరవేర్చెను (మత్తయి 26:28). మనము మన పాపములను ఒప్పుకొనినయెడల, ఆయన, తన వాక్యము ప్రకారముగా మరియు యేసు యొక్క రక్తము ద్వారా నెరవేర్చబడిన విమోచనను ఆధారము చేసుకొని మనలను క్షమించును, ఎందుకనగా ఆయన తన వాక్యము విషయములో నమ్మదగినవానిగా ఉండాలి మరియు యేసు యొక్క రక్తము విషయములో నీతిమంతునిగా ఉండాలి; లేనియెడల, ఆయన నమ్మదగనివానిగా మరియు దుర్నీతిపరునిగా ఉండును. ఆయన క్షమించుటకుగాను మన ఒప్పుకోలు అవసరమైయున్నది. తనతో మన సహవాసము పునఃస్థాపించబడుట కొరకైనటువంటి అట్టి దేవుని క్షమాపణ షరతులతో కూడుకొనినది; అది మన ఒప్పుకోలుపై ఆధారపడియుండును

ఆయనలోనికి విశ్వాసముంచు ప్రతివానికిని 1నిత్యజీవము కలుగునట్లు (యోహాను 3:15)


15[1] ఇది దైవిక జీవము, దేవుని యొక్క సృష్టింపబడని జీవము, ఇది సమయము విషయములో నిరంతరము నిలిచియుండునది మాత్రమే గాక స్వభావమునందు నిత్యమైనది మరియు దైవికమైనది కూడా. 16, 36 వచనములకు కూడా ఇదియే వర్తించును

అయితే ఇందును గూర్చి, “దేవుడు తనను 1ప్రేమించువారి కొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు” అని వ్రాయబడియున్నది. (1 కొరింథీయులకు 2:9)


దేవుడు మనకొరకు నిర్దేశించినటువంటి మరియు సిద్ధపరచినటువంటి లోతైన మరియు మరుగు చేయబడియున్న సంగతులను గ్రహించుటకై మరియు వాటిలో పాలొందుటకై, మనము ఆయనయందు విశ్వసించుట మాత్రమే గాక ఆయనను ప్రేమించుట కూడా అవసరమైయున్నది. దేవునికి భయపడుట, దేవుణ్ణి ఆరాధించుట మరియు దేవునియందు విశ్వసించుట (అనగా దేవుని స్వీకరించుట) సరిపోవు; ఆయనను ప్రేమించుట అనివార్యమైన అవసరతయైయున్నది. దేవుణ్ణి ప్రేమించుటయనగా, ఆయన మనకు సమస్తముగా అగుటకై మన అనుదిన జీవనములో మనము ఆయనతో ఆచరణీయముగా ఒక్కటిగానుండునట్లు, మన వ్యక్తిత్వమంతటిని—హృదయము, ప్రాణము, మనస్సు మరియు బలముతోపాటు , ఆత్మ, ప్రాణము మరియు దేహమును (మార్కు 12:30)—సమగ్రముగా ఆయనపై నిలుపుటైయున్నది, అనగా మన వ్యక్తిత్వమంతయు ఆయనచేత ఆక్రమించబడుటకు మరియు ఆయనలో మైమరచిపోవుటకు అనుమతించుటైయున్నది. ఈ విధముగా మనము దేవునితో అతిదగ్గరి మరియు అత్యంత సన్నిహితమైన సహవాసమును కలిగియుందుము మరియు మనము ఆయన హృదయములోనికి ప్రవేశించగల్గుదుము మరియు దాని రహస్యములన్నిటినీ గ్రహించగల్గుదుము (కీర్త. 73:26; 25:14). అట్లు, దేవుని యొక్క లోతైన మరియు మరుగుచేయబడియున్న ఈ సంగతులను మనము గ్రహించుట మాత్రమే గాక, వాటిని అనుభవించెదము, ఆస్వాదించెదము మరియు వాటిలో పూర్తిగా పాలొందెదము

# చార్టులు మరియు మ్యాపులు


క్రొత్త నిబంధన రికవరి వెర్షన్ యొక్క బాండెడ్ లెదర్ ఎడిషన్లలో ముఖ్యమైన సత్యములకు సంబంధించిన చార్టులు మరియు క్రొత్త నిబంధన ప్రదేశములకు సంబంధించిన రంగుల మ్యాపులు ఉన్నాయి




క్రొత్త నిబంధన కాలములోని పాలస్తీన





పౌలు యాత్రలు




ఎఫెసీయులకు 3:10లో అపొస్తలుడు పౌలు దేవుని గృహపాలన (ఒయికొనొమియ అను గ్రీకు పదము నుండి) గురించి మాట్లాడుచున్నాడు, అనగా తన నిత్య సంకల్పముయొక్కనెరవేర్పుకొరకైన దేవుని ప్రణాళిక. దేవుని క్రొత్త నిబంధన గృహపాలనయొక్క అంతరాంశము సర్వయాన త్రియేక దేవునియొక్కవక్షి చుట్టూతే తిరుగుతుంది. దేవుని గృహపాలన అనగా త్రియేక దేవునిగా—తండ్రి, కుమారుడు మరియు ఆత్మగా తననుతాను—తన ఎనిక్ష జనాంగములోనికి వితరణించుకోవాలనే ఆయనయొక్క ప్రణాళిక అయియున్నది. క్రొత్త నిబంధనలోని ఇరవై ఏడు పుస్తకములు త్రియేక దేవునికి సంబంధించిన ఈ గృహపాలనయొక్క సంపూర్ణ ప్రత్యక్షతైయునవి, విశ్వాసులు ఆయనను పొందుకొని ఆస్వాదించులా గున ఈయన అదుత్తమైన ప్రక్రియ గుండా ప్రయాణించాడు. తన గృహపాలనయొక్కనెరవేర్పు కొరకు మన త్రియేక దేవుడు చేసిన పనులను క్రొత్త నిబంధనలోని మూడు ప్రధాన భాగములలో—సువార్తలు, అపొస్తలుల కార్యములు నుండి యూదా వరకు మరియు ప్రకటన—నొక్కిచెబుచున్న ఒక రంగుల చార్టు రికవరి వెర్షన్ క్రొత్త నిబంధనలో ఉంది.

దేవుని క్రొత్త నిబంధన గృహపాలనయొక్క చార్టు





డెబ్బై వారములు మరియు పరిశుద్ధులు ఎత్తబడుటతో కూడిన క్రీస్తు రాకడ చార్టు

# NEW TESTAMENT
## *Recovery Version*

### క్రొత్త నిబంధన రికవరి వెర్షన్


సంక్షిప్త వివరణలతోనున్న టెక్స్టు, ఫుట్ నోట్లు మరియు క్రాస్ రిఫరెన్సులు, లార్జ్
6.25” x 9.25” (HARDBOUND)
మిజో
మలయాళము
తమిళము
తెలుగు
భాషలలో లభ్యమవుచున్నది






శతాబ్దాల తరబడి మనుష్యుల మధ్య తన గృహపాలనకు సంబంధించిన అనేక సత్యములను పునరుద్ధరించాడు. నిర్దిష్టముగా మార్టిన్ లూథర్ సమయము నుండి ఈ పునరుద్ధరణ నిలకడగాను పురోగతి చెందుతూను ఉన్నది. లూథర్ కాలములో పునరుద్ధరించబడిన విశ్వాసము చేత నీతిమంతులుగా తీర్చబడుట అను సత్యము మొదలుకొని నేడు అనేకమంది క్రైస్తవుల చేత చూడబడిన ఆస్వాదించబడుచున్న సత్యము అనగా క్రీస్తు దేహముగా సంఘముయొక్క సత్యము మరియు అనుభమము అను సత్యము వరకు ఈ పునరుద్ధరణ, కాలములన్నిటిలో సంఘమును కలిపియుంచే “బంగారు తాడు” గా ఉంది. పునరుద్ధరించబడిన ఈ సత్యములు ప్రతి విశ్వాసియొక్క వారసత్య సంపద, నేడు ప్రతి విశ్వాసి వీటిని కలిగియుండి తప్పక ఆస్వాదించాలి.

రికవరి వెర్షన్ క్రొత్త నిబంధన క్రైస్తవ జీవిత ముయొక్క సత్యము మరియు అనుభవము కును సంబంధించిన ప్రభువు పునరుద్ధరణ యొక్క ఈ విషయములన్నిటిని ఒక్క సంపుటిలో ఒక్కచోటకు చేర్చింది. సత్యముయొక్క పునరుద్ధరణకు సంబంధించిన ఈ సంగ్రహము లేకుండా యదార్థమైన ఏ విశ్వాసియు ప్రభువుయొక్క ఏ ప్రేమికుడును ఉండరాదు.




మరింత సమాచారము కొరకు
www.recoveryversion.org

సేల్స్ కొరకు
www.amanaliterature.in

## లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ గురించి

లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీ ఒక నాన్ ప్రాఫిట్ కార్పోరేషన్, ఇది ప్రాథమికముగా వాచ్ మెన్ నీ మరియు విట్నెస్‌లీ సహోదరుల పరిచర్యను ప్రచురించును. మన ప్రభువైన యేసుక్రీస్తుయొక్క ఈ ఇద్దరు సేవకులు సంఘమునకు ప్రభువిచ్చిన పరిచర్యయొక్క వారసత్వపు సంపదను ఏలాగు నమ్మకముగా కొనసాగించారో, క్రీస్తుదేహము యొక్క నిర్మాణము కొరకు క్రీస్తుయొక్క ఐశ్వర్యములను పంచిపెట్టుట ద్వారా వారియొక్క నమ్మకమైన మాదిరిని అనుసరించడమేమా లక్ష్యము. లివింగ్ స్ట్రీమ్ మినిస్ట్రీకి ఒక గురి ఉంది: క్రీస్తు దేహమును నిర్మించుటకు విశ్వాసులందరు దైవిక జీవములో ఎదుగులాగున వారి పోషణ నిమిత్తమై వారందరికి ఆత్మీయ ఆహారమును అందించడము.

*Living Stream Ministry (Publisher)*
*Main Office*
Anaheim, California
*Amana Literature (India Distributor)*
*Offices*
Gurugram, Chennai, Hyderabad, Kochi, Aizawl

*Available at:*

## ORDER YOUR COPY

TELUGU - Andhra Pradesh & Telangana: +91 8519872748
MALAYALAM - Kerala: +91 7598013273
MIZO - North East India: +91 9615385794
TAMIL - Tamilnadu: +91 7667273841

Gurugram Office: 0124 – 4272988 | WhatsApp: +91 8700448171
Email: books@amanaliterature.in | facebook: amanaliterature

Website: www.amanaliterature.in

| # | Telugu Title |
|---|---|
| 1 | The All-Inclusive Christ / సర్వము-ఇమిడియున్న క్రీస్తు |
| 2 | Being Desperate and Living Uniquely for the Gospel / సువార్త కొరకు అత్యాసక్తితో ఉండుట మరియు విశిష్టముగా దాని కోసమే జీవించుట |
| 3 | The One New Man / ఒక్క నూతన పురుషుడు |
| 4 | The Crucial Revelation of Life in the Scriptures / లేఖనములలో జీవమును గూర్చిన కీలకమైన ప్రత్యక్ష్యత |
| 5 | The Economy of God / దేవుని ప్రణాళిక |
| 6 | The Experience of Life / జీవమును గూర్చిన అనుభవము |
| 7 | The God of Abraham, Isaac & Jacob / అబ్రాహాము, ఇస్సాకు & యాకోబుల దేవుడు |
| 8 | Glorious Church / మహిమ గల సంఘము |
| 9 | The Holy Spirit and Reality / పరిశుద్ధాత్మ మరియు వాస్తవికత |
| 10 | How to Study the Bible/ బైబిలును అధ్యయనం చేయుట ఎలా |
| 11 | The Knowledge of Life/ జీవమును గూర్చిన జ్ఞానము |
| 12 | The Life and Way for the Practice of the Church Life/ సంఘ జీవనమును ఆచరించుట కొరకైన జీవము మరియు మార్గము |
| 13 | Life-Study of 1 & 2 Thessalonians, 1 & 2 / థెస్సలొనీకయుల జీవ-అధ్యయనము |
| 14 | The Normal Christian Faith/ ప్రామాణిక క్రైస్తవ విశ్వాసము |
| 15 | The New Covenant/ క్రొత్త నిబంధన |
| 16 | The Spiritual Man Vol. 1 / ఆత్మ సంబంధమైన మనుష్యుడు సంపుటి 1 |
| 17 | The Spiritual Man Vol. 2 / ఆత్మ సంబంధమైన మనుష్యుడు సంపుటి 2 |
| 18 | The Spiritual Man Vol. 3 / ఆత్మ సంబంధమైన మనుష్యుడు సంపుటి 3 |
| 19 | The Spirit with our spirit / ఆత్మ మన ఆత్మతో |
| 20 | The Vision of the Age / యుగ దర్శనము |
| 21 | Watchman Nee's Testimony / వాచ్‌మెన్ నీ గారి సాక్ష్యము |
| 22 | A Young Man in God's Plan / దేవుని ప్రణాళికలోనున్న యవ్వనస్థుడు |
| 23 | Life Lessons,Vol.1 / జీవ పాఠములు, సంపుటి 1 |
| 24 | Life Lessons,Vol.2 / జీవ పాఠములు, సంపుటి 2 |
| 25 | Life Lessons,Vol.3 / జీవ పాఠములు, సంపుటి 3 |
| 26 | Life Lessons,Vol.4 / జీవ పాఠములు, సంపుటి 4 |
| 27 | Christ is All Spiritual Matters and Things / క్రీస్తే సమస్త ఆత్మ సంబంధమైన విషయాలు మరియు వస్తువులు |
| 28 | The God's Eternal Plan / దేవుని నిత్య ప్రణాళిక |
| 29 | The Mystery of Christ / క్రీస్తు మర్మము |
| 30 | Overcoming Life / జయ జీవితము |
| 31 | The Prayer Ministry of the Church / సంఘము యొక్క ప్రార్థనా పరిచర్య |
| 32 | The Tree of Life / జీవ వృక్షము |

| # | Selected Witness Lee Books in English |
|---|---|
| 1 | Basic Revelation in the Holy Scripture, The |
| 2 | Blessed Human Life |
| 3 | Character |
| 4 | Christ versus Religion |
| 5 | Christian Life, The |
| 6 | Divine Economy, The |
| 7 | Economy of God, The |
| 8 | Experience of Life, The |
| 9 | Full Knowledge of the Word of God |
| 10 | Genuine Ground of Oneness, The |
| 11 | Glorious Vision and the Way of the Cross |
| 12 | God of Abraham, Isaac and Jacob, The |
| 13 | God's Need and God's Goal |
| 14 | God's New Testament Economy |
| 15 | God's Plan Concerning the Church |
| 16 | Gospel Outlines |
| 17 | Knowledge of Life, The |
| 18 | Lessons for New Believers |
| 19 | Lessons on Prayers |
| 20 | Life Messages, Vol. 1, 2 (Two Volumes) |
| 21 | Men Who Turn the Age |
| 22 | Our Vision -- Christ and the Church |
| 23 | Pure in Heart, The |
| 24 | Testimony of Jesus, The |
| 25 | Thorough View of the Body of Christ |
| 26 | Truth Messages |
| 27 | Vessels Useful to the Lord |
| 28 | Vision of the Age, The |
| 29 | Young Man in God's Plan, A |
| 30 | Life-study of the Holy Bible, 94 Volumes, Soft bound |

| # | Selected Watchman Nee Books in English |
|---|---|
| 1 | Assembly Life, The |
| 2 | Authority and Submission |
| 3 | Breaking of the Outer Man and Release of the Spirit, The |
| 4 | Character of the Lord's Worker, The |
| 5 | Christ is All Spiritual Matter and Things |
| 6 | Church Affairs |
| 7 | Concerning the Lord's Day Meeting |
| 8 | Fact, Faith, and Experience |
| 9 | Further Talks on the Church Life |
| 10 | Glorious Church, The |
| 11 | God of Abraham, Isaac and Jacob |
| 12 | God's Eternal Plan |
| 13 | God's Overcomer |
| 14 | Gospel of God Vol 1, 2 (Two Volumes) |
| 15 | Holy Spirit and Reality |
| 16 | How to Study the Bible |
| 17 | Messages for Building Up the New Believers Vol 1, 2, 3 (Three Volumes) |
| 18 | Messages Given During the Resumption of Watchman Nee's Ministry Vol 1 & 2 (Two Volumes) |
| 19 | Ministry of God's Word, The |
| 20 | Mystery of Christ, The |
| 21 | New Covenant, The |
| 22 | Normal Christian Church Life |
| 23 | Normal Christian Faith |
| 24 | Orthodoxy of the Church, The |
| 25 | Overcoming Life, The |
| 26 | Prayer Ministry of the Church, The |
| 27 | Questions on the Gospel |
| 28 | Raising Up the Next Generation for the Church Life |
| 29 | Scriptural Messages Book 1, 2, 3 & 4 |
| 30 | Song of Songs, The |
| 31 | Spiritual Man Vol 1, 2, 3 (Three Volumes) |
| 32 | Watchman Nee's Testimony |
| 33 | Watchman Nee: A Seer of the Divine Revelation in the Present Age |